ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

- పోరాటాలను గుర్తు చేసుకున్న ప్రజలు
- జిల్లావ్యాప్తంగా ఐలమ్మ వర్ధంతి
- విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, సెప్టెంబర్ 10: భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాలను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు సూచించారు. ధీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లావ్యాప్తంగా అధికారులు, రజక సంఘం బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాం నవాబు, భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కామారెడ్డిలోని కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి, అతిథి గృహం ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్పీ సింధూశర్మ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, వసతి గృహం సంక్షేమ అధికారులు చక్రధర్, సతీశ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి, వెల్లుట్ల, గాంధారి మండలం జువ్వాడి, లింగంపేట, బాన్సువాడ మండలం బోర్లం, బాన్సువాడ పట్టణం, బీర్కూర్, గజ్యానాయక్ తండా, ఎక్స్‌రోడ్ తదితర గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బాన్సువాడలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

కామారెడ్డిలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, నాయకులు

బాన్సువాడ మండలం బోర్లంలో..

వెల్లుట్ల గ్రామంలో..

గాంధారి మండలం జువ్వాడిలో..

లింగంపేటలో..

ఎల్లారెడ్డిలో..

బాన్సువాడలో మున్సిపల్ చైర్మన్, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో.. గజ్యానాయక్‌తండాలో.. బీర్కూర్‌లో..

గురుకులాలు, వసతి గృహాల్లో మరమ్మతులు గుర్తించాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 10 : జిల్లాలోని మైనార్టీ, సోషల్ వెల్ఫేర్, జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మైనర్, మేజర్ మరమ్మతులు ఉంటే గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లో రెసిడెన్షియల్, మైనార్టీ, జ్యోతిబాపూలే వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారులు క్షేత్రస్థాయిలో వసతి గృహాలను సందర్శించి, కావాల్సిన మరమ్మతులను గుర్తించాలన్నారు. స్లాబ్ రిపేర్, పైప్‌లైన్ లీకేజీ, మరుగుదొడ్ల మరమ్మతులు వంటి వాటిని గుర్తించి ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. వసతి గృహంలో వైద్య పరీక్షలు చేయించాలన్నారు. వైరల్ జ్వరాలు ఉంటే రక్త పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఈవో రాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారిణి రజిత, ఇన్‌చార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, వివిధ గురుకుల పాఠశాలల ఆర్‌సీలు, ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీడీవో, ఎంఈవో

మాచారెడ్డి, సెప్టెంబర్ 10 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఎంపీడీవో గోపీబాబు, ఎంఈవో ఎల్లయ్య 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ఎంపీడీవో అన్నారు.

రైతులకు రుణాలు మంజూరు

రాజంపేట్, సెప్టెంబర్ 10 : మండలంలోని ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఇటీవల రుణమాఫీ పొందిన 237 మంది రైతులకు కొత్త రుణాలు మంజూరయ్యాయి. సొసైటీ చైర్మన్ శివరాములు రైతులకు మంగళవారం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాజు, మల్లారెడ్డి, రాజిరెడ్డి, మధుకర్, చిన్న సాయిలు, బానోత్ రెడ్యా, సాయిలు, దుర్గారెడ్డి, రాజవ్వ, సెక్రెటరీ సాయిలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేత

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేసిన ఎస్సై రాజు

కామారెడ్డి రూరల్ , సెప్టెంబర్ 10 : కామారెడ్డి మండలం దేవునిపల్లి పీఎస్ పరిధిలో పలువురు సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్లను గుర్తించారు. ఈ మేరకు సెల్‌ఫోన్లను బాధితులైన సరంపల్లికి చెందిన సత్యనారాయణ, క్యాసంపల్లి తండాకు చెందిన మాన్‌సింగ్, కామారెడ్డికి చెందిన గనువేష్‌కు ఎస్సై రాజు పోలీస్ స్టేషన్‌లో మంగళవారం అందజేశారు.

హత్య కేసులో ఒకరి రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్సై

భిక్కనూరు, సెప్టెంబర్ 10 : వదినను హత్య చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్ తెలిపారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. మండలంలోని భాగిర్తిపల్లి గ్రామానికి చెందిన యేసు మణిని ఈ నెల 6వ తేదీన ఇంట్లో పని చేస్తున్న సమయంలో ఆస్తి తగాదా విషయంలో సొంత మరిది సురేశ్ హత్య చేశాడన్నారు. కడుపు, మెడపై కత్తితో పొడిచి హత్య చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు సీఐ, ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం సురేశ్‌ను పట్టుకొని కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లోని సోమాజిగూడ ద పార్క్ ప్లాజాలో ఎన్విరాన్మెంటల్ సిస్టమ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూజర్ కాన్ఫరెన్స్-2024 నిర్వహించారు. ఈ సమావేశంలో టీయూ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, జియో ఇన్ఫర్మేటిక్స్ అధ్యాపకులు ప్రతిజ్ఞ, నారాయణ పాల్గొన్నారు.

– భిక్కనూరు, సెప్టెంబర్ 10

కబ్జా స్థలంలో పనులు నిలిపివేయాలి

డీఎల్పీవో సురేందర్

కబ్జా చేసిన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎల్పీవో సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 10: మల్కాపూర్ గ్రామంలోని గ్రామకంఠం రోడ్ కబ్జాకు గురైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఆ స్థలాన్ని డీఎల్పీవో సురేందర్ మంగళవారం పరిశీలించారు. గ్రామ నాయకుడు పెద్దెడ్ల నర్సింహులు భూమిని కబ్జా చేశాడని జూలై 13వ తేదీన కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎల్పీవో సురేందర్, ఎంపీవో ప్రకాశ్ మల్కాపూర్‌ను మంగళవారం సందర్శించారు. గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ సమక్షంలో ఇంటి పత్రాలు, స్థలాన్ని పరిశీలించామని వారు తెలిపారు. సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించామన్నారు. పనులు నిలిపివేయాలని ఇంటి యజమానితోపాటు గ్రామ పంచాయతీ అధికారులకు తెలియజేశామన్నారు. కబ్జాకు గురైన స్థలంలో నిర్మాణ పనులను తొలగించామని తెలిపారు.

అటవీ భూమిని కాపాడండి

అధికారులకు గౌరారం గ్రామస్తుల వినతి

అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

గాంధారి, సెప్టెంబర్ 10: ఆక్రమణకు గురైన ఫారెస్ట్ భూమిని కాపాడాలని కోరుతూ గాంధారి మండలం గౌరారం గ్రామస్తులు మంగళవారం బాన్సువాడ ఫారెస్ట్ రేంజ్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ గ్రామ శివారులో ఉన్న సుమారు 50 ఎకరాల అటవీభూమిని మండలంలోని వెంకటాపూర్ తండాకు చెందిన బద్యానాయక్ ఆక్రమించి పంటలను సాగుచేస్తున్నాడని అన్నారు. ఈ విషయమై గతంలో కూడా గాంధారి, బాన్సువాడ ఫారెస్ట్ రేంజ్ అధికారులతోపాటు డీఎఫ్‌వోకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, అటవీశాఖ అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించి, హద్దులను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

జిల్లా మత్స్య శాఖ అధికారికి సన్మానం

అధికారిని సన్మానిస్తున్న ముదిరాజ్‌లు

లింగంపేట, సెప్టెంబర్11: జిల్లా మత్స్య శాఖ అధికారిగా మహబూబ్‌నగర్ నుంచి బదిలీపై వచ్చిన శ్రీపతిని లింగంపేట మండల ముదిరాజ్ సంఘం సభ్యులు మంగళవారం సన్మానించారు. అతడిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బట్టు విఠల్, లింగంపేట మండల ముదిరాజ్ సంఘం నాయకులు సాయిలు, పర్వయ్య, బాలయ్య, శ్రీనివాస్, రాజయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపులు మూసివేయాలని నోటీసులు

లింగంపేట, సెప్టెంబర్10: లింగంపేటలోని మూడు మెడికల్ షాపులను మూసి వేయాలని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి మంగళవారం నోటీసులు జారీచేశారు. మూడు మెడికల్ దుకాణాల యజమానులు దుకాణాల నిర్వహణ సక్రమంగా లేదన్నారు. దీంతోపాటు మందుల విక్రయాలకు సంబంధించిన బిల్లులు లేని కారణంగా షాపులు మూసి వేయాలని నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

పౌష్టికాహారం సరిగా లేకపోవడంపై ఆగ్రహం

ఆహారాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేశ్

లింగంపేట, సెప్టెంబర్ 10: గురుకుల పాఠశాలలో పౌష్టికాహారం సక్రమంగా లేదని ఎంపీడీవో నరేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన మంగళవారం సందర్శించారు. భోజనాన్ని తనిఖీ చేసిన ఆయన.. పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే ఏజెన్సీని మార్చాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అక్కడ ఉన్న కుళ్లిపోయిన కూరగాయలను గుర్తించి పారవేయించారు.

గురుకుల విద్యాలయాన్ని తరలించాలి

లింగంపేట/ ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్10: లింగంపేట మండలానికి సంబంధించి ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయాన్ని కామారెడ్డి నుంచి లింగంపేటకు తరలించాలని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విఠల్ తదితరులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యతోపాటు కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. కామారెడ్డికి వచ్చిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను వారు కలిశారు. కామారెడ్డిలో కొనసాగుతున్న విద్యాలయంలో సరైన వసతులు లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. స్పందించిన చైర్మన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు సూచించారని నాయకులు తెలిపారు. ఎల్లారెడ్డి డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసి ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. చైర్మన్‌ను కలిసిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి బిట్ల సురేందర్, బాధ్యులు సాయిబాబు, సాయిలు, రాజు, భూపతి, సంజీవులు, ఎల్లుబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో 'రైతు పొలం బాట'

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్10: మండల కేంద్ర గోపాల్‌పేటలో ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది మంగళవారం రైతు పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేసినట్లు ట్రాన్స్‌కో ఏఈ మనోరంజన్ తెలిపారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి.. మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సబ్ ఇంజినీర్ చంద్రకాంత్, లైన్ ఇన్‌స్పెక్టర్లు సురేందర్, ఈశ్వరయ్య, లైన్‌మెన్ కృష్ణ, కరుణాకర్, ఏఎల్ఎంలు బాలకిషన్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, అమ్రియా, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేటలోని పొలాల్లో వైర్లను సరిచేస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 10: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకర్ సూచించారు. మండలంలోని అచ్చయపల్లి, మేలకుంట తండాలను ఆయన సందర్శించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

హాస్టల్‌లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలి

వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న డీఆర్డీవో సురేందర్

లింగంపేట, సెప్టెంబర్10: లింగంపేటలోని ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి, డీఆర్డీవో సురేందర్ హాస్టల్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని హాస్టల్‌తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. వసతిగృహంలో ఉంటున్న విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణపై సంతృప్తిని వ్యక్తంచేశారు. అనంతరం పీహెచ్‌సీని సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలను మండల వైద్యాధికారిణి హిమబిందును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేశ్, ఏపీఎం చామంతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

డీసీసీబీ చైర్మన్‌తో నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 10: రైతు రుణమాఫీపై చర్చించడానికి నిజామాబాద్‌లోని డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్ రమేశ్‌రెడ్డిని ఎల్లారెడ్డి నాయకులు మంగళవారం కలిశారు. అర్హులైన చాలామంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీల్లో అక్రమాలు జరిగాయని వారు డీసీసీబీ చైర్మన్‌కు వివరించారు. డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన వారిలో ఎల్లారెడ్డి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సామెల్, సంజీవ్‌రెడ్డి, భిక్కనూర్ సొసైటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎలక్ట్రిషన్ (డిప్లామా ఎలక్ట్రిషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు.
NTZ-340382

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వెల్లుట్లపేటలో ఉచితంగా డ్రోన్ సేవలు

డ్రోన్ సేవలను అందిస్తున్న సెంట్రల్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ బాధ్యులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 10: మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో సెంట్రల్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం ఉచితంగా డ్రోన్ సేవలను అందించారు. సంస్థ తరపున పొటాష్, యూరియాను ఎకరంన్నర వరకు పొలం ఉన్న రైతులకు ఉచితంగా పిచికారీ చేశారు. సెంట్రల్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌టెన్షన్ వర్కర్ శిల్పా మాట్లాడుతూ.. రైతులకు శ్రమ తగ్గించడం తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రైతులు గణపతి, కొయ్యల రాజాగౌడ్, రాజు, గంగారాం, కొరివి సర్సయ్య, వడ్డే బాబూరావు, వడ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో రహదారి విస్తరణ పనులు

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 403: మండల కేంద్రం గోపాల్‌పేటలో చేపడుతున్న రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మంగళవారం రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను నరికివేశారు. రహదారి పక్కన ఉన్న కోకాలు తొలగించారు.దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

చెట్లను నరికివేస్తున్న కార్మికులు

రేపు ఎస్సీ గురుకులంలో స్పాట్ కౌన్సెలింగ్

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 10: ఎల్లారెడ్డి ఎస్సీ గురుకుల పాఠశాలలో రేపు(గురువారం) స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 5 నుంచి 9వ తరగతుల వరకు ఖాళీ సీట్ల భర్తీ కోసం కౌన్సిలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ధర్మారంలో ఉన్న గురుకుల పాఠశాలలో 12న ఉదయం పది గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు బోనాఫైడ్, కుల, ఆదాయ ధ్రువపత్రాలను వెంట తీసుకొని రావాలని సూచించారు.

మురికికాలువలు శుభ్రం

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 10: పట్టణంలోని రెండో వార్డులోని మురికి కాలువలను మున్సిపల్ సిబ్బంది మంగళవారం శుభ్రం చేశారు. వ్యాధులు రాకుండా ఉండేందుకు వార్డు కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి, నాయకుడు విద్యాసాగర్ బల్దియా సిబ్బందితో డ్రైనేజీలను శుభ్రం చేయించారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబర్ 10: డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాటేపల్లి తండాలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి శివాజీ, ఇందల్, తండావాసులు ఉన్నారు.

పంటలను పరిశీలించిన ఏడీఏ

రామారెడ్డి, సెప్టెంబర్10: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పోసానిపేట్ గ్రామంలో దెబ్బతిన్న పంటలను ఎల్లారెడ్డి ఏడీఏ లక్ష్మీ ప్రసన్న మంగళవారం పరిశీలించారు. పంటల ఎదుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పంట నష్టం వివరాలు సేకరించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఆమె వెంట ఏవో ప్రజాపతి, ఏఈవో నిఖిత, రైతులు ఉన్నారు.